
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 02, జనవరి 2024 8 పేజీలు

అంబరాన్నంటిన నూతన సంవత్సర

# వేడుకలు



2 లో..

- 2024కు స్వాగతం పలికిన ప్రజలు
- ఉన్నత లక్ష్యాలతో కొత్త వసంతంలోకి అడుగు
- కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు





**నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2024కు స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పారు. గ్రామ, పట్టణ వీధులన్నీ యువకుల సందడితో నిండిపోయాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకు నూతన సంవత్సర వేడుకల్లో మునిగితేలారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకల్లో పాల్గొని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



2 లో..




# ఆగమాగం.. గందరగోళం..

- సామాన్య ప్రజల్లో సందిగ్ధత
- ఒక్కోచోట ఒక్కో విధంగా దరఖాస్తుల స్వీకరణ
- స్పష్టత ఇవ్వడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం
- బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకోకపోవడంపై అనుమానాలు

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల ప్రక్రియ అంతటా షురూ అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు చెప్పిన దానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రక్రియకు పొంతన లేకుండా కనిపించింది. ఒక్కోచోట ఓక్కో విధంగా అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయి. సామాన్య ప్రజలలో సందిగ్ధత నెలకొన్నది.

## గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేసిన యాదగిరిగుట్ట అర్చకులు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంకు చెందిన అర్చకస్వాములు సోమవారం నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త బీ.నరసింహమూర్తి, దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డీ.భాస్కర్‌శర్మలు పాల్గొన్నారు.

# ఆగమాగం.. గందరగోళం...

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తుల కోసం ప్రజలంతా ఆసక్తి చూపారు. జనాభా ఆధారంగా కౌంటర్లను ఏర్పాటు చేసినప్పటికి వారిలో నెలకొన్న అనుమానాలు నివృతి చేయడంలో యంత్రాంగం విఫలమైంది. అభయహస్తం దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే ఫించన్లు అందుకుంటున్న వారంతా మరోసారి అభయహస్తం దరఖాస్తు ఫారాలతో కౌంటర్ల వద్దకు వచ్చారు. పాత లబ్దిదారులు తిరిగి దరఖాస్తు చేయాల్సి న అవసరం లేదని ఫారంలోనే స్పష్టంగా పేర్కొన్నప్పటికి వారికి అవగాహన కల్పించే వారు కరువయ్యారు. రేషన్‌కార్డుల విషయంలో జనమంతా అయోమానికి గురయ్యారు. పాత రేషన్ కార్డుల్లో పేరున్న వారంతా కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయాలా? వద్దా? అని గందరగోళానికి గురయ్యారు. కొన్న చోట్ల రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులను టీమ్ లాడర్లు స్వీకరించారు. రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచచని మంత్రులే స్వయంగా చెప్పినప్పటికి ప్రజల్లో ఆయోమయం నెలకొంది. కొత్తరేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయా? అందవా? అన్న అనుమానంలో ఉన్నారు.

**ఇష్టారాజ్యం...**

జిల్లాలో ఉన్నతాధికారులు క్షేత్ర పర్యటనలకు బదులుగా కొన్ని ప్రాంతాలకు పరిమితం కావడం ద్వారా పలుశాఖలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్‌లు మండలాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రజలకు సహాయకారిగా అక్కడక్కడ అంగన్‌వాడీ సిబ్బందిని వాడుకున్నారు. 28న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల 6వ తేది వరకు కొనసాగుతుంది. మధ్యలో 2రోజులు సెలవు ఉండగా మిగిలిన రోజుల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని అధికారులు చెబుతున్నారు. అభయహస్తంలో వివిధ పథకాలకు దరఖాస్తు చేసే క్రమంలో రేషన్ కార్డు జత చేయాలని ప్రభుత్వం సూచించింది. కానీ రేషన్‌కార్డు లేని వారి పరిస్థితిపై స్పష్టత కొరవడింది. దీంతో నూతనంగా వివాహాలు చేసుకొని వేరే కాపురం పెట్టిన కుటుంబాలు, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోయిన వారి పరిస్థితి గందరగోళంలో పడింది.

**బ్యాంక్ అకౌంట్ వివరాలు వద్దా?**

ఉమ్మడి జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో వేర్వేరుగా ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్‌లు స్వయంగా ఈ విషయాన్ని పర్యవేక్షించినప్పటికి పలు లోటుపాట్లు కనిపించాయి. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మొదటి రోజు పలుచోట్ల మిశ్రమ స్పందన వచ్చింది. అభయహస్తం పథకాలకు దరఖాస్తులో ఎక్కడా బ్యాంక్ అకౌంట్ వివరాలను అడగలేదు. దీంతో లబ్దిదారులు, ఆశావహులంతా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ డీటైల్స్ లేకుండా ఈ దరఖాస్తులను ఏం చేస్తారంటూ పలుచోట్ల ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ముందు జాగ్రత్తగా చాలా చోట్ల బ్యాంక్ పాస్‌బుక్ జీరాక్స్‌ను జత చేయగా తిరస్కరించారు. మహాలక్ష్మి పథకంలో రూ. 2500సాయం, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15వేలు,ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, చేయూత పథకం ద్వారా ఫించన్లు వంటి వాటికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ఏ విధంగా చేపడుతుందో అర్థం కాని దుస్థితి నెలకొన్నది. ఈ విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రభుత్వం యంత్రాంగం సైతం మిన్న కుండి పోవాల్సి వచ్చింది. అధికార యంత్రాంగం దేనిపైన స్పందించాలని ప్రజలు కోరుచున్నారు. దరఖాస్తు ఫారాలు లేక ఇబ్బందులు జనాభా పరంగా దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. కుటుంబ సభ్యులకు సరిపడ ఫారాలు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఆదేవన పడుతున్నారు. అధికార యంత్రంగా ఎప్పటికైనా సరిపడా దరఖాస్తు ఫారాలను అందజేయాలని కోరుచున్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సంవత్సరం యువకులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త లక్ష్యాలతో నూతన వసంతంలోకి అడుగిడారు. అనుకున్న లక్ష్యాలు విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు నూతన శకం ప్రారంభమైందన్నారు. ప్రజాపాలన మొదలవడంతో రాష్ట్రంలో ప ండుగ వాతావరణం నెలకొందన్నారు. సచివాలయంలో ప్రజలు స్వేచ్ఛగా వచ్చి విన్నపాలను అందజేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ విధమైన పాలన కోసం ప్రజలు ఎదురు చూశారని, తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించుకున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. నీటి పారుదల, పౌరసరఫరాల శాఖలో అవినీతిరహిత పారదర్శకంగా జవాబుదారీతనంతో పాలన అందిస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సరంలో శుభాలు కలగాలన్నారు. అదే విధంగా కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేలు గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, మందుల సామ్యూల్‌లు ప్రజలకు నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొని కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో కొత్త కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిలా ్ల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల అటెండెన్స్, సెలవులు మానిటరింగ్ చేసేందుకు త్వరలోనే కొత్త యాప్‌ను పరిచయం చేయబోతున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా యాప్‌ను ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆరు గ్యారెంటీలను ప్రజలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. నూతన స ంవత్సరంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత భాద్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్యాన్ని మెరుగుపరుస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ సమర్ధవంతంగా అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు కలెక్ ్టర్ వెంకట్‌రెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి రెవిన్యూ సమస్యల పరిష్కారంపై కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ పరంగా శాంతిభద్రల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇదిలా ఉండగా నూతన ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నేపధ్యంలో యువత కోటి ఆశలతో ఉంది. వారి ఆశలను ప్రభుత ్వం అమలు చేస్తుందని నిరుద్యోగ యువత ఆశిస్తుంది. ప్రభుత్వం నోటిఫికేషన్‌లు జారీ చేయగానే ఉద్యోగాలను సాధించేందుకు ఇప్పటి నుండే ప్రిపరేషన్ ప్రారంభించనున్నట్లు నిరుద్యోగ యువకులు పేర్కొంటున్నారు. అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుని జీవితంలో స్థిరపడేందుకు ఉన్నత లక్ష్యంతో యువత ముందుకు సాగుతుంది. రద్దు అయిన గ్రూప్-1 పరీక్షలను తిరిగి నిర్వహించి కొత్త సంవత్సరంలో తమ ఆశలకు ప్రభుత్వం జీవం పోస్తుందని యువకులు ఆశిస్తున్నారు. కొత్త ప్రణాళికలతో యువత కొత్త సంవత్సరంలో అడుగిడి ఉన్నత లక్ష్యాలతో ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. సరికొత్త ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి సా ్వగతం పలుకుతూ నేటి యువత ముందుకు సాగుతుంది. ఏది ఏమైనప్పటికీ నూతన సంవత్సరంలో అనుకున్న పనులు సిద్ధించాలని, లక్ష్యాలను సాధించాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్నారు.

## నేటి నుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, జనవరి 1 – ప్రభాతవార్త:**



జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు యధావిధిగా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ఆరు గ్యారెంటీల ధరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 12ర గంటల వరకు, తిరిగి మద్యాహ్నాం 2 గంటల నుంచి 6 గంటల వరకు ప్రజల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన పథకాల ధరఖాస్తుల స్వీకరించాలని సూచించారు. ధరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వీకరించిన ప్రతీ ధరఖాస్తుకు రశీదు ఇవ్వడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్‌లో నమోదులు చేయాలని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో గ్రామసేభలు నిర్వహించాలని చెప్పారు. రెండు రోజులు ప్రభుత్వ సెలవులు తదుపరి గ్రామ సభలు నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశంగా ఉందని, మహిళలకు వయో వృద్దులకు, దివ్యాంగులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు.



## మణుగూరు ఏరియా ప్రత్యేకతను నిలబెట్టాలి

**-లక్ష్యాలను అధిగమించి అధికోత్పత్తి సాధించాలి**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః**

ప్రతి ఒక్కరం చిత్తశుద్ధితో పని చేస్తూ మణుగూరు ఏరియా ప్రత్యేకతను నిలబెట్టాలని సింగ రేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన న్యూఇయర్ వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, రవాణలో లక్ష్యాలు అధిగమించి అధికోత్పత్తి సాధించాలన్నారు. యావత్ సింగరేణిలో మణుగూరు ఏరియాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏరియా కీర్తిని నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. 2023 ఏప్రిల్ నుండి డిసెంబర్ 31 వరకు ప్రోగ్రెసివ్ ఉత్పత్తి 86.36 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 101.41 లక్షల టన్నులు సాధించి ఏరియాలో 117 శాతం నమోదైందన్నారు. అనంతరం ఆయా విభాగాల్లో పని చేస్తూ అత్యధిక మస్టర్లు చేసిన ఉద్యోగులకు, అధికారులకు ప్రోత్సాహక జ్ఞాపికలు అందజేశారు. తొలుత కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, ఎఎస్వో వెంకటరమణ, డీజీఎంలు కె.వెంకట్రావ్, అనురాధ, శ్రీనివాసమూర్తి, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు, పీఏ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన

**పాలేరు నియోజకవర్గంలోని ప్రజా పాలన సభలకు**

**హాజరు**

**ఖమ్మం, ప్రభాతవార్త**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో నేడు పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 8:30గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11గంటలకు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో మార్కెట్ యార్డు, జేఎన్టీయూ కళాశాల స్థలాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12:30గంటల నుంచి ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 2గంటలకు మంగాపురం తండాలో, సాయంత్రం 4:30గంటలకు కూసుమంచి మండలం ముత్యాలగూడెంలో జరిగే ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త:**

తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ, జనరల్ గురుకుల ప్రాంతాలల్లో ఐదో తరగతి(5 టీజీసెట్ 2024) ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అయోధ్య అక్షింతల శోభాయాత్ర

-ఇంటింటికి అక్షింతల పంపిణీ చేసిన కమిటీ

పెద్దవూర, జనవరి 1 ప్రభాతవార్త:

పెద్దవూర మండలం తమ్మడపల్లి గ్రామంలో అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని సోమవారం తమ్మడపల్లి రామాలయ కమిటీ చేపట్టింది. అయోధ్యలో శ్రీరాముని దేవాలయం నిర్మాణం పూర్తిగా వివరించుకుని ఈనెల 22న ప్రాణ ప్రతిష్ట జరగన్ను నేపథ్యంలో అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రతి గ్రామం ప్రతి ఇంటికి అంక్షితలు కరపత్రాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా గత శుక్రవారం గ్రామంలోనికి అక్షింతలు రాగా సోమవారం తమ్మడపల్లి రామాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో భజనలు, పాటలు పాడుతూ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర వ్రహించారు. అనంతరం మహిళలు మంగళ హారతులతో మంగళ వాయిద్యాలు నడుమ కమిటీ సభ్యులు భక్తి ప్రతులతో ఇంటింటికి



తిరిగి అయోధ్య రాముని అక్షింతలను కరపత్రాలను పంపిణీ చేశారు. ఇక ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ నులక శోభరమణారెడ్డి, తమ్మడపల్లి రామాలయ కమిటీ చైర్మన్ కర్ణ గురువారెడ్డి, వర్ర సైదిరెడ్డి, కూన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కర్ణ భూపతిరెడ్డి, కర్ణ దామోదర్‌రెడ్డి, కూన్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, బొడ్డుపల్లి నాగయ్య, కూడలి రామస్వామి, మాదరి సాంబయ్య పాల్గొన్నారు.

# రైతులకు పాలక్యాన్లు పంపిణి

గరిడేపల్లి,జనవరి 1 ప్రభాతవార్త



మండలంలోని రాయినిగూడెం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గుండు రామాంజిగౌడ్‌మంగేశ్వరి పాల సేకరణ కేంద్రంలో రైతులకు సబ్సిడీపై పశువల దానా,పశువలు మందులను పంపిణి చేశారు. కేంద్రం పరిధిలో పాలు సేకరణ చేసే రైతులకు సుమారు 20వేల రూపాయల విలువచేసే 5లీటర్ల క్యాన్‌లను పాల సేకరణ కేంద్రం మేనేజర్ గుండు రామాంజి అందచేశారు. 50మంది రైతులకు క్యాన్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాల సేకరణ కేంద్రానికి పాలు సరఫరా చేసే రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు. రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బెక్కం సుష్మ,కోల యశోద, కొండ మట్టమ్మ, కడప తిరపమ్మ, రాచమల్ల అరుణ, గూడెపు పరమేశ్, గూడెపూరి గురు స్వామి, గంట వెంకన్న, గంట వెంకటేశ్వర్లు, కోటేశ్వరి, గుండు మంగమ్మ, గుండు పద్మ, రాంబాయి, రవి, గుం డు గోపమ్మ, అనంతు వెంకన్న, సరోజని, మంగమ్మ, శిరీష, దోసపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టుకు పోటెత్తిన భక్తులు

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త



ఆంగ్ల నూతన సంవత్సరాది అందునా సోమవారం , ప్రభుత్వ సెలవు కలిసి రావడంతో మండలంలోని చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు.2024వ సంవత్సరం లో నూతన ప్రణాళికలు, కోరికలు అన్ని తీర్చగల శక్తి సామర్థ్యాలను భగవంతుడు అందరికీ ప్రసాదించాలని కోరి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధానా ర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అన్నారు. మరోవైపె స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు బారులు తీరారు.నూతన సంవత్సరం అంతా సుఖశాంతులతో గడిచేలా దీవించాలని పరమేశ్వరుని కోరుకున్నారు భక్తులు.క్యూలైన్లలో బారుల తీరిన భక్తులతో గట్టు ప్రాంతమంతా జనసంద్రంగా మారింది.



# ప్రజాపాలన సమావేశానికి ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ప్రజాపాలన సమావేశానికి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# అన్నదాన కార్యక్రమం


పెద్దవూర, జనవరి 1 ప్రభాతవార్త:



మండలంలోని పొట్టేవానితండా గ్రామపంచాయతీలో రమావత్ జిజ్జా వారి అంత్యక్రియలో కడసారి చూపు చూసేందుకు వచ్చిన బంధుమిత్రులకు పులిచర్ల ఆడబిడ్డ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కంకణాల నివేదిత దాదాపు 150మందికి తన ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ద్వారా భూత్ అధ్యక్షుడు హరిబాబు, శ్రీకాంత్, నాగేశ్వర్‌రావు, కోటేష్, సికిందర్, నగేష్, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ,1జనవరి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిఎంను శాలువాతో సత్కరించారు.

# మంద రాములుకు నివాళులు అర్పించిన బాలకృష్ణ

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన పామనగుండ్ల గ్రామానికి చెందిన మంద రాములు దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న బొలెరో

...ప్రమాదంలో అక్కడికక్కడే వ్యక్తి మృతి





దేవరకొండ,1జనవరి,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన దేవరకొండలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి 1గంట సమయంలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన గంజి శ్రీనివాస్(42) హైద్రాబాద్ రోడ్డులో అంబికా ఫ్యాన్స్ జనరల్ స్టోర్స్ దుకాణం పెట్టి వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం శ్రీనివాస్ దేవరకొండ పట్టణానికి వచ్చి తిరిగి అదే రాత్రి 1గంటలకు తన ద్విచక్రవాహనంపై కొండమల్లేపల్లిలోని నివాసానికి వెళు తుండగా, దేవరకొండ పట్టణంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి పెద్ద దర్గా వద్ద ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ అతివేగంగా నడిపి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో శ్రీనివాస్ కాలుకు,తలకు తీవ్రంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుడు భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ సిఐ నాగభూషణ్‌రావు తెలిపారు.

# దరఖాస్తుల పంపిణిలో అధికారుల విఫలం - పోకల

గరిడేపల్లి,జనవరి 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల లో అర్హులకు దరఖాస్తుల పంపిణి విష యంలో అధికారులు విఫల మయ్యారని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లిలో సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతు మండలంలో అనేక గ్రామాల్లో అర్హులైన వారికి దరఖాస్తులు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో తమ సమస్యలపై దరఖా స్తు చేసుకుని ప్రభుత్వం నుంచి సహాయాం పొందాలని ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తుంటే వారికి అప్లికేషన్ ఫారమ్స్ అందక నిరాశలో ఉన్నారని తెలిపారు. అర్హులందరికి వెంటనే దరఖాస్తు ఫారాలు సరఫరా చేయాలని ఆయన కోరారు.

# మానసిక వికలాంగులతో నూతన సంవత్సర వేడుకలు

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త



2024 నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెకలిపారు జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధానన కార్యదర్శి మేడి హరికృష్ణ.కొత్త ఆశలు, అవకాశాలతో అందరి జీవితాలు నిండిపోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన అన్నారు.అనంతరం ఆశ్రమంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసి వారితో కొంత సమయం గడిపారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు, ఆనిస్టేబుల్ పి.శ్రీనివాస్, లెనిస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి డాక్యుమెంట్ పోయినవి**

నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన షేక్ నూర్జహాన్ బేగం w/o ఖాజా అఫ్ ఖాన్ వారి యొక్క 6517/2000 నెంబర్ గల ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లు తన ఇంటి నుండి పానగల్ కు వెళ్తుండగా మార్గమధ్యలో రామగిరి సెంటర్ వద్ద బైక్ నుండి జారి పడిపోయినవి. దొరికిన వారు ఈ నెంబర్ 7207459583కు తెలుపగలరు.

# మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని భగవంతున్ని ప్రార్ధించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఇళ్ల ముందు మహిళలు ఆకర్షణీయంగా రంగు రంగులతో ముగ్గులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకట నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, కాంగ్రెస్ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**మునగాల, జనవరి 1 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేపట్టారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు ఆకర్షణీయంగా రంగు రంగులతో ముగ్గులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరంలో అన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి కొత్త దుస్తులను ధరించి స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులకు నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నుండి సిఐ వీరాంజనేయులు, ఎస్ఐ లోకేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. రహదారుల వెంట ప్రమాదాలు జరగకుండా పెట్రోలింగ్ చేపట్టారు. ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్యలు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కలకోవలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**మునగాల, జనవరి 1 ప్రభాతవార్త**


మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్ వద్ద గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నూతన సంవత ్సరంలో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పనస నిర్మల శ్రీనివాస్, మహేశ్వరి మైసయ్య, దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, దొంతగాని రవిబాబు, చిర్రా శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస విజయ్,



శంకర్, పెద్ద శ్రీను, పనస ఆంజనేయులు, బొడ్డుపల్లి శ్రీనివాసరావు, జూకూరి ప్రవీణ్, సైదులు, పులి రాంబాబు, రమేష్, సైదులు, స్వామి, గుండు భద్రమ్మ, రాచకొండ సైదమ్మ, బొందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం

**చండూరు,1జనవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు ఆరుముగం ప్రకాష్ సోమవారం గుండెపోటుతో మరణించారు. రాష్ట్ర పద్మశాలి నాయకుడు కర్నాటి విద్యాసాగర్ సోమవారం ప్రకాష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ,10వేల రూపాయల ఆర్థిక సహాయం అంద జేశారు. అదేవిదంగా చండూరు పద్మశాలి సంఘం తరుపున క్వింటా బియ్యం అందజేశారు .కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, చండూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య, ఉపాధ్యక్షులు పున్న ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రావిరాల శ్రీను, ఏలే సుదాకర్, గంజి వెంకటేశం, రాపోలు జగదీష్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, తదితరులు ఉన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ.25వేలు విరాళం

**నడిగూడెం జనవరి 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబ మందిరంలో భోజనశాల నిరా ్మణానికిగాను నారాయణ పురం గ్రామానికి చెందిన అత్తూరి శ్యాంసుందర్‌రెడ్డి,విజయ దంపతులు విరాళం ప్రకటించారు. 25వేలు సోమవారం సాయిసేవాసమితి ట్రస్టు సభ్యులకు అందచేశారు. ఈసందర్భంగా ట్రస్టు సభ్యులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలి

**నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త**

ప్రభుత్వం మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడాన్ని సా ్వగతిస్తూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఏళ్ల తరబడి డిఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యమించకుండానే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం సమంజసమన్నారు. ఎన్నో పాఠశాలల్లో ఉపాధ్యా యుల పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. పలు పాఠశాలల్లో పిఇటిలు లేక విద్యార్థులు క్రీడల్లో వెనుకబడుతున్నారన్నారు. వెంటనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.

## ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం, జనవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో సోమవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రోజుకొక పాశురాన్ని చదువుతూ వేడుకలను నిర్వహిస్తుండడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చి గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. ఈ నెల 14న గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నారు. నేడు గాజుల పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి మంగళహారతులతో మహిళలు పూజలు నిర్వహించారు. నూతన స ంవత్సరం సందర్భంగా ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయాలను అలంకరించగా ఒక వైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మరో వైపు ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## లెక్చరర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం జనవరి 1 ప్రభాతవార్త**





తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం 711 జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈసమావేశంలో సూర్యాపేట జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా గోరెంట్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా నందిగామ ఈశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిరువురు నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్లగా పనిచేస్తున్నారు. వీరు ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం తెలిపారు. లెక్చరర్ల సమ స్యల పరిష్కారంకోసం పనిచేస్తామని వారు హామి ఇచ్చారు. ఎన్నికపట్ల కొందరు లెక్చరర్లు హర్షం ప్రకటించారు.

## గోపాల్ మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, జనవరి I ప్రభాతవార్త:** మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన మచ్చ గోపాల్ అకాల మృతి పట్ల తవ్ర సంతాపాని ్న వ్యక్తం చేశారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. సోమవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# 2024కు గ్రాండ్ వెల్‌కం!

**-ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**
**-అర్ధరాత్రి వరకు ఇక్కడ చూసిన న్యూఇయర్ వేడుకలు**
**-సంబరాలతో నూతన సంవత్సరానికి స్వాగతం**

*పరకాల, జనవరి 1, ప్రభాతవార్త*

కొత్త సంవత్సరం వచ్చింది. కోటి ఆశలను వెంట తీసుకొచ్చింది. గత సంవత్సరపు మధురస్మృతులతో కొత్త సంవత్సరానికి సాదారంగా స్వాగతం పలికిన వారు కొందరైతే... గతించిన సంవత్సరం మిగిల్చిన చేదు అనుభవాలను దిగమింగుకొని ఆశావాహ దృక్పథంతో నూతన సంవత్సరంలో అడుగుపెట్టిన వారు మరి కొందరు. తమ కెరీర్‌లో ఉన్నత స్థానాలకు చేరాలనుకునే యువత గతంలో కనిపించేది కానీ, ఇప్పటి యువత తాము మాత్రమే కాదు సమాజము మారాలని కోరుకుంటోంది. పరకాల పట్టణ



ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేరింతలు కొట్టారు. యువతీ, యువకులు రోడ్లపైకి వచ్చి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సాయంత్రం పది గంటల నుంచే పట్టణంలో ఉత్సాహం కనిపించింది. కొత్త సంవత్సరం ఆఫర్లతో మార్కెట్లు షాపులు కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశాయి. చాలా చోట్ల రోడ్లపైనే కేకులు కట్ చేసి ఉత్సాహంగా స్వాగతం పలికారు.

**2024కు స్వాగతం....**

కొత్త సంవత్సరానికి ఆందోత్సవాలతో స్వాగతం చెప్పారు. పట్టణంలో జరిగిన కార్యక్రమాలు అధిక శాతం యువతను లక్ష్యంగా చేసుకొని నిర్వహించినవే. ఫ్యామిలీతో కలిసి ఆహ్లాద భరితమైన వాతా వరణంలో ఈ సంవత్సరానికి స్వాగతం చెప్పాలనుకున్న వారు ఎక్కువగా ఇళ్లకే పరిమిత మయ్యారు. యువత డీజే కార్యక్రమాల్లో యువత కాస్త సందడి చేశారు.

**మద్యానికి భారీ డిమాండ్....**

పట్టణంలో 31వ తేది రాత్రి మద్యానికి భారీ డిమాండన ఏర్పడింది. గత రెండు రోజుల నుంచి మద్యం అమ్మకాలు సాదారణ రోజుల్లో కంటే రెట్టింపు అయ్యాయి. న్యూఇయర్ వేడుకల సందర్భంగా వందల కేస్‌లు అమ్మకాలు జరిగినట్లు సమాచారం. పిల్లలు, పెద్దలు తమ స్నేహితులు, బంధువులతో కొత్త సంవత్సరానికి స్వాగత ఏర్పాట్లు చేసుకున్నాయి. ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ఏరులై పారింది. నూతన సంవత్సర వేడుకలు ప్రారంభానికి ముందు చాలా చోట్ల రోడ్లు రద్దీగా కనిపించాయి. బార్‌లు, రెస్టారెంట్లు, హోటళ్ల సందడిగా కనిపించాయి.

## గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేసిన యాదగిరిగుట్ట అర్చకులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంకు చెందిన అర్చకస్వాములు సోమవారం నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త బి.నరసింహామూర్తి, దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భాస్కర్‌శర్మలు పాల్గొన్నారు.

# కదిలే స్పీడ్ బ్రేకర్లు



**- రోడ్డుపై గుంపులుగా సంచరిస్తున్న పశువులు**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**
**- రాత్రి సమయంలో ప్రమాదాలు**
**- పట్టించుకోని అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పట్టణ రహదారులపై పశువులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దాంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పవువులను గమనించకపోవడంతో దగ్గరకు వచ్చిన తరువాత ఒక్కసారిగా బ్రేక్ వేయవలసి వస్తోందని, దాంతో కిందపడి పోతున్నామని వాహన దారులు అంటున్నారు. రాత్రి సమయంలో రోడ్లపై పశువుల గుంపులు మరింత ఎక్కువగా ఉండడంతో పెద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తెలియ జేస్తున్నారు. రోడ్లపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకునే అధికారం మున్సిపాలిటికి ఉంది. మున్సిపాలిటీ పరిధిలో అందుపులోకి తీసుకున్న పశువులను బందరు దొడ్డిలో ఉంచాలి. మున్సిపల్ పరిధిలో బందరు దొడ్డి లేకపోవడంతో పశువులు రోడ్లపై తిరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పశువులు కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అనేక సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచిచన ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. బస్టాండ్ సెంటర్, హుజురాబాద్ రోడ్డు, వెల్లంపల్లి, రోడ్లపైనే పశువులు నిద్రిస్తున్నాయి. రోడ్లపై పశువులు లేకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పశువులు రోడ్లపై తిరుగుతూ చెత్తాచెదారం తిని అనారోగ్యానికి గురి అవుతున్నాయనే వాదనలు ఉన్నాయి. గతంలో ఆవుపేడతో ఇంటిని అలికేవారు. ప్రస్తుతం ఆవు పేడ అంటే ప్రజలు భయపడుతున్నారు. అవులు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు తినడం వలన పేడ భరించలేని చెడు వాసన వస్తోంది. రాత్రి సమయంలో ఆయా షాపుల వద్దకు పశువులు చేరి పేడ వేస్తున్నాయి. ఉదయం ఆ పేడను శుభ్రం చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్లపై తిష్ట వేస్తున్న పశువుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జనవరి 1, ప్రభాతవార్త*



పరకాల నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం జనవరి 2024 కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమకారం, నియోజకవర్గ ప్రజల అండదండలు, ఆదరణలతో గెలుపొందాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీలు లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి కార్యకర్తలను తన ప్రాణ సమానంగా చూసుకుంటున్నానని వారి దీవెనల కృషి వల్లే నేను ఇంతటి వాడినయ్యానన్నారు. అనంతరం తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, డిసిసి చేనేత సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి బిక్షపతి, పరకాల ఎంపిపి తక్కల్లపెల్లి, స్వర్ణలత, రాయపర్తి ఎంపిటిసి వర్నం మల్లారెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, వెల్లంపల్లి మాజీ ఎంపిటిసి కొత్తపల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకు రవికుమార్, గూడెల్లి సదన్‌కుమార్, మంద నాగరాజు, సుదమల్ల కిషోర్, మేరుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**-కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**
**-నూతన సంవత్సర వేడుకలను నిర్వహించిన పోలీసు అధికారులు**

*కాటారం, జనవరి 1, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని డిఎస్‌పి కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధి కారులు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం, మహదేవ పూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్‌లు కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. పోలీసు అధి కారులకు, సిబ్బంది అందరికీ ఈసందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపు కున్నారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్, ప్రశాంత్, మహముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్



దాసరి, మహాదేవపూర్, కాళేశ్వరం ఎస్సైలు రాజ్‌కుమార్, లక్ష్మణ్ రావు, కాటారం పి ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్

*ప్రభాతవాత, వరంగల్ :*

తెలంగాణ పంచాయత్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం వరంగల్ శాఖ క్యాలెండర్‌ను వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆవిష్కరించారు. సోమవారం వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ ఆఫీస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ ఉద్యోగులకు పదోన్నతలు కల్పించా లని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, పంచాయత్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు యుగేం దర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు ఉదయ్‌భాస్కర్, స్టేట్ కౌన్సిలర్ బాసాని రాజ్‌కుమార్, అభిధలి, ఓం ప్రకాశ్, ఎలిషమ్మ, కోశాధికారి అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీస్‌లు

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దంపతులకు జిల్లా పోలీస్ యంత్రాంగం పుష్పగుచ్ఛం అందజేసి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా చెట్టు నరికేసారంటూ రైతు ఫిర్యాదు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బొందుగుల రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ పట్టా భూమిలో తన అనుమతి లేకుండా 20 సంవత్సరాలకు పైగా గల అల్లనేరేడు చెట్టును నరికి వేసినట్లు బాధిత రైతు ఎం.సుమతి తెలిపారు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం వివరాలు చెప్పారు. తమ పట్టా భూమిలోని చెట్టును అనంతరెడ్డి అనే వ్యక్తి నరికి వేసినట్లు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజాపేటలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న అయోధ్య అక్షింతల పూజా కార్యక్రమాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



అయోధ్య తీర్థ క్షేత్ర అతి పవిత్ర స్వర్ణ అక్షింతల పూజా కార్యక్రమాలు, భజనలు ఆదివారం కూడా కొనసాగాయి. రాజాపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో మండలంలోని అన్ని గ్రామాలలో అక్షింతల కలశపూజ శ్రీరామ నామ జపం భజన కార్యక్రమము, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, ఆర్ఎస్ఎస్, బీజేపీ, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గడపగడపకు క్యాలెండర్ను అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెదవుల కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటే ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆదివారం మృతుని కుటుంబానికి సాయం అందించి పరామర్శించారు. మృతుడు ఎర్ర గోకుల బాల ముత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయగా కుటుంబ సభ్యులు గౌటే ఫౌండేషన్కు కృతజ్ఞతలు చెప్పారు. రాంగళ్ల శ్రీనివాసులు, పెద్ద ప్రభాకర్, ఎర్రగోకుల జస్వంత్, గోకుల మల్లయ్య, ఎర్రగోకుల నాగార్జున, బాచి కృష్ణ, కనకయ్య, వరిమడ్ల మల్లేష్, గుర్రం బాబు, పొంటికూర చింటూ, నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన,వినూత్న ఆలోచనలతో జిల్లా ప్రగతికి పాటు పడాలి

### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్పాటిల్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

నూతన సంవత్సరం సందర్భంగా నూతన,వినూత్న ఆలోచనలతో జిల్లా అభివృద్ధి, ప్రగతికి కృషి చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ అన్నారు. నూతన ఉత్సాహంతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు అమలుచేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలపాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం2024 సందర్భంగా కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు,జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలు కలెక్టర్ హేమంత్ కేశవ్పాటిల్కు శుభాకాంక్షలను తెలియ జేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యూ, పలువురు జిల్లా అధికారులు కేక్కట్చేసి పూలబొకేలు,మొక్కలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ రవి, మిర్యాల గూడ ఆర్డీఓ చెన్నయ్య, జడ్పిసీఈఓ ప్రేమ్కరణ్రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ పి.శ్రీనివాస్,డిపిఓ విష్ణువర్ధన్,



ఎస్.సి.కార్పొరేషన్ ఈడి ఎల్.శ్రీనివాస్, బి.సి.అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, డిఆర్డిఓ కాళిందిని, గనులు, భూగర్భశాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్ రావ్, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, టిఎన్జిఓ.సంఘం అధ్యక్షులు శ్రావణ్, ఎంపిడిఓలు, అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చందనాదీప్తి

### 2012బ్యాచ్కు చెందిన ఐపిఎస్ అధికారి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**



నల్లగొండ జిల్లా నూతన పోలీస్ సూపరింటెండెంట్గా శ్రీమతి చందనా దీప్తి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన అపూర్వరావు సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్కి బదిలీ కాగా ఆమె స్థానంలో 2012 బ్యాచ్కు చెందిన చందనా దీప్తి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి అడిషనల్ ఎస్పీ హను మంతరావు, యస్.బి డిఎస్పీ సోమ్నారాయణ్సింగ్, నల్లగొండ డిఎస్పీ మామిళ్ల శ్రీధర్రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ సైదా,సిఐలు,ఆర్.ఐలు,ఎస్సైలు,డిపిఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**నకిరేకల్, జనవరి 1, ప్రభాతవార్త**



నకిరేకల్ మున్సిపాలిటీపరిధిలోగల చీమలగడ్డలో గురుస్వామి గోపిశెట్టి గిరిస్వామి ఇంట్లో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామికి అష్టోత్తరాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేషరాజుపెల్లి వీరస్వామి గురుస్వామి, శివరామకృష్ణ స్వామి కన్నయ్య స్వామి, కొండ పాండుస్వామి, శంకర్స్వామి, సురేష్స్వామి, కొణిదెల శీనుస్వామి,వెంకన్నస్వామి, నవీన్ స్వామి, విజయకుమార్రెడ్డి స్వామి, శ్రీకాంత్స్వామి, రమేష్ స్వామి, రాజుస్వామి అధికసంఖ్యలో స్వాములు పాల్గొని అయ్యప్ప స్వామి పూజని విజయవంతం చేశారు.

## రామానుజన్ ఫైనల్ టెస్టులో యస్పిఆర్ విద్యార్థుల ప్రభంజనం

**నకిరేకల్, జనవరి 1, ప్రభాతవార్త**




రామచంద్రపురం పశ్చిమగోదావరి జిల్లా వారు నిర్వహించిన రామానుజ ఫైనల్లో టెస్టులని యస్పిఆర్ విద్యార్థులు పాల్గని అత్యుత్తమ ప్రతిభను కనబరిచినారు. ఇందులలో ఎ.హెర్షిత్ 5వ తరగతి, టి.అక్షయ్కుమార్ 7వ తరగతి జిల్లా స్థాయిల ప్రథమర్యాంకులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్యగౌడ్ తెలిపారు. డి.శ్రీజ 3వ తరగతి,రిషి హసన్ 6వతరగతి, కార్తిక్ 3వ తరగతి ఖ్యాతి 9వ తరగతి, జిల్లా స్థాయిలు షీల్డులు సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్రెడ్డి, విజిసర్ శ్రీపతిరెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ సుందరి,శివరామకృష్ణ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వీరిని అభినందించారు.

## ఎమ్మెల్యే వీరేశానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కట్టంగూర్, జనవరి 1 ప్రభాతవార్త**



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మండలంలోని అధికారులు ఎంపిడిఓ పొరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ఫర్వేజ్, ఏపిఎం చౌగోని వినోద్,ఏపిఓ కడియం రాంమోహన్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కట్టంగూర్, జనవరి 1 ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగువారికి ఉగాది నూతన సంవత్సరం అయినప్పటికీ కాలక్రమేణా ఆంగ్లేయులు అనుసరించిన జనవరి 1ని నూతన సంవత్సరం ఆరంభంగా నిర్వహిస్తూ వస్తున్నారు. మండలవ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలతో కేక్ కట్చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకుంటూ గత సంవత్సరం తాలుకు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం తమ స్నేహితులకు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, చిన్నారులు ఆనందోత్సవాలతో తమ ఇంటిముందు నూతన సంవత్సరానికి తమ అందమైన రంగులతో పూరించి ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన తీరును స్థానికులను ఎంతో ఆకట్టుకుంది.



# 'మల్లన్నను 'దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

ఐనవోలు,జనవరి01,(ప్రభాతవార్త)

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయాన్ని నూతన సంవత్సరం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆలయానికి వస్తున్న సమాచారం అందుకున్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయనకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను ఆలయ పూజారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆహ్వా



నించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు అందించి వేదపండితులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు, స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, ఎంపీటీసీ కద్దూరి రాజు, బిఆర్‌ఎస్ మండల నాయకులు మునిగాల సమ్మయ్య, బుర్ర రాజశేఖర్ గౌడ్, వల్లకొండ సురేష్, వడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, పెండ్లి తిరుపతి, గండి రమేష్‌గౌడ్, బిర్రు కుమార స్వామి, వార్డు సభ్యులు మెలుగూరి మహేం దర్, చింత అశోక్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద రాజ స్వామి దేవాలయంలో మహా పడిపూజ

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

ఓరుగల్లు చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి నీలాదేవీ సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ మహా అన్నదాన కార్యక్రమం శ్రీ గోవింద రాజ స్వామి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ వరయోగుల కృష్ణమూర్తి స్వామి, వరయోగుల వేణు మాధవ్ స్వామి, వరయోగుల క్రాంతి కుమార్ స్వామి జగన్నాధం, కిరణ్ స్వామి, వేణు స్వామి, వరయోగుల హరీష్ స్వామి నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు మీసాల ప్రకాశ్, గోపాల నవీన్ రాజ్ హాజరయ్యారు. స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేస్వామి దేవాలయ అభివృద్ధి దాత మరిపెల్లి సంజీవరావు స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్,



సునీల్ కుమార్ తోపాటు అడ్వకేట్ చికిలం ఉపేందర్ జారతి రమేష్‌బాబు, భారతి శ్రీనివాస్, రాపాక ఉపేందర్, బండాశ్రీనివాస్, కుర్మాచలం గోవిందస్వామి వరయోగుల వేణుమాధవ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు, దాతలకు ప్రధాన అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

**సిపికి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్, డిసిపి, ఏసిపి**

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్



ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీసు కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఈస్ట్‌జోన్ డిసిపి అబ్దుల్ బారి, వరంగల్ ఏసిపి బోనాల కిషన్ పోలీసు కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు, మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీందర్, సీతారాం, అదనపు డిసిపిలు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్‌తో పాటు ఏసిపిలు, ఆర్ఐలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంపునకు ప్రణాళికలు

**మొదటి పేజీ తరువాయి :**

గాను 334613 టన్నులు చేసి 69 శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. గడచిన 9 మాసాల్లో కేటికే 1లో 242000 టన్నులకు గాను 175975, కేటికే 5లో 301000కు 158632, కేటికే 6లో 181000కు 92855, కేటికే 8లో 362000కు 127186, కేటికే ఓసీపీ 02లో 1040000కు 943009, కేటికే ఓసీపీ 03లో 1410000కు 776351 టన్నుల ఉత్పత్తి చేశారన్నారు. రానున్న మూడు మాసాల్లో ఉత్పత్తి పెంచటం కోసం చర్యలు చేపట్టడం జరిగిందని, అండర్ గ్రౌండ్ గనులలో బాటం యాష్‌ను నింపటం కోసం కార్పోరేట్ నుండి టెండర్‌లను పిలిచామని, ఓసీపీలలో మరింత ఉత్పత్తిని పెంచటం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి ఏటా 35 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం వలన భూపాలపల్లి ఏరియాలో నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. విధులకు హాజరయ్యే కార్మికుల తమ పని సమయంలో పూర్తిగా విధులు నిర్వహించాలని కోరారు. రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటికే 47 మంది కార్మికులు డిస్మిస్ కాగా మరో 55 మంది విధులకు రెగ్యులర్‌గా హాజరు కానందున డిస్మిస్‌కు సిద్ధంగా ఉన్నారన్నారు. పలుమార్లు వారి కుటుంబాలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని,



యధావిధిగా గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. సింగరేణిలో ఉద్యోగాన్ని కాపాడుకోవటంతో పాటు కుటుంబ సభ్యుల కోసమైన విధులకు హాజరు కావాలని సూచించారు. కారుణ్య నియామకాల విషయంలో వెంటవెంటనే ఇచ్చే విధంగా, పదవి విరమణ చేసిన ఉద్యోగులు టర్మినల్ బెనిఫిట్స్‌ను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం జోతి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపీఎం బోడ శ్యాంప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ములుగు, జనవరి 1, (ప్రభాతవార్త) :

నూతన సంవత్సరం పురస్కరించుకొని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఇంటా శ్రీరామ నామము

## శ్రీరామ పూజిత అక్షితల వితరణ




### పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

వరంగల్ నగరంలోని శ్రీరామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో నగర పుర వీధులలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి దంపతులు పాల్గొని అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ్‌ల పూజిత అక్షితల వితరణ కార్యక్రమం జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి ఇంటికి అందించాల్సి ఉంటుందని వేల సంవత్సరాల భారతీయుల ఆకాంక్ష నెరవేరుతున్న శుభ తరుణంలో 22 జనవరి 2024న అయోధ్యలో వైభవోపేతంగా జరిగే శ్రీరామ్‌లలా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ప్రజలందరికి శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని



ఆకాంక్షించారు. ఈ శోభయాత్ర ట్రస్ట్ సభ్యులతో పాటు రిటైరునడ ఆర్ఎంఓ బందెల మోహన్‌రావు, శ్రీరామాంజనేయ భక్త బృందం, దేశాయిపేట్ వర్తక సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ముఖ్య మంత్రి కార్యాల యంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపిన అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.

## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*అనంతగిరి, జనవరి 1 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన అనంతగిరితో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేస్తూ యువకులు సందడి చేశారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర వ్రహించారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని భగవంతున్ని ప్రార్ధించారు. పలువురు ప్రజాప్రతినిధులు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొప్పోల్ గ్రామ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పున:నిర్మాణానికి విరాళం

*గుర్రంపోడ్, జనవరి 01, ప్రభాతవార్త:*



వికెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత, కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు వెల్గపూరి కర్ణాకర్‌రావు గుర్రంపోడ్ మండలం పరిధిలో గల బొల్లారం గ్రామ వాస్తవ్యులు వికెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు వెల్గపూరి కర్ణాకర్‌రావు మండలంలోని కొప్పోల్ గ్రామం శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రం స్వామి దేవాలయం పున:నిర్మాణానికి రూ.1,00,116లు విరాళం దేవాలయ కమిటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖలకు ఆశీర్వచనం అందజేసిన అర్చకులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంకు చెందిన అర్చకస్వాములు సోమవారం నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖలకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకుల పంపిణి

...గాంధీజీ ఫౌండేషన్

...నిరుపేదలను ఆదుకోవడమే ఫౌండేషన్ ఆశయం

.....ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాస్

*చండూరు,1జనవరి,ప్రభాతవార్త:*

స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యఓఉడు డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం .గాంధీజీ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద అనాథ నిస్సహాయ వృధ్దులు 20మందికి ప్రతి నెల 1 వ తేదీన 24 నెలలు వెయ్యి రూపాయల నిత్యావసర సరుకులు అందించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం 20 మంది నిస్సహాయులకు నిత్యావసర సరుకులను పంపిణి చేశారు.అనంతరం కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తన కుటుంబ సభ్యులంతా కలిసి తీసుకున్న నిర్ణయమని,భవిష్యత్తులో తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు అందించనున్నట్లు ,పేద ప్రజలకు ఆశాజ్యోతిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజి ఎంపిటిసి కారింగు కళా



రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, శిరంశెట్టి శ్రీధర్‌బాబు,సంకోజు బ్రహ్మం, రావిరాల గణేష్, రావిరాల రమేష్, భీమనపల్లి శేఖర్, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, ఇరిగి వెంకన్న, ఇరిగి చరణ్, మందడి శంకర్‌రెడ్డి, నల్ల సత్యం, చిట్టిపోలు మహేష్, సాదక్, గండూరి నరసింహ, వడ్డేపల్లి భాస్కర్, వేణు, శంకర్, అక్బర్, జాల వెంకన్న, దోటి శివ, బోడ వెంకటేశం, రావిరాల రాజు,ప్రవీణ్, పాండు, బాస్కర్, అశోక్, సంతోష్, చెరుపల్లి సాయి, చెనగాని కిరణ్, రాజు , బోడ విజయ్, బోడ యాదయ్య,బొమ్మగాని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేములకు నూతన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త:*





2024 ఆంగ్ల నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అద్యక్ష, కార్య దర్శులు నాయ కులు, కార్యకర్తలు, అభి మానులు సోమవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో సత్కరించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ నిర్ధిష్ట లక్ష్యాలను రూపొందించుకొని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలని సూచించారు. 2024 సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో నియోజకవర్గ ప్రజలు మరింత సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాక్షించారు. శుభాకాంక్షలు తెలి పిన వారిలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేష్, దళిత సంఘర్షణసమితి ప్రధాన కార్యదర్శి పొలిమెర దశరథ, కాంగ్రెస్‌నాయకులు అద్దెల లింగారెడ్డి, బట్టు అయిలేష్ యాదవ్, కోనేటి యాదగిరి, వలి గొండ సత్యనారాయణ, పొలిమెర శంకర్, చెరుకు సైదులు, బొడు శ్రీను, గంగాపురం వెంకటేశం, శ్రీను, నాగార్జున యాదగిరి, పరిషబోయిన క్రాంతి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలు పంపిణీ

*మోత్కూరు, ప్రభాతవార్త :*

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రాముల వారి అక్షితలను సోమవారం మోత్కూరు మండలంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ముందుగా పూజిత అక్షితలు శ్రీరాముల వారి గుడితో కూడిన చిత్రపటం, నివేదన పత్రం, ప్రతి కుటుంబానికి అందించారు. ప్రతి ఇంటి నుండి మంచి స్పందన లభిస్తుందని మోత్కూరు మండల సంయోజక్ కాంబోజు మహేంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ సంయోజక్ జక్క మోహన్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఎడ్ల రాము, రాపాక శంకర్, దొంతుల శ్రీనివాస్, పోల్కం శివ, జినుకల దశరథ, గొడుగు చంద్రమౌళిలు పాల్గొన్నారు.



## గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేసిన యాదగిరిగుట్ట అర్చకులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంకు చెందిన అర్చకస్వాములు సోమవారం నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త బీ.నరసింహామూర్తి, దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డీ.భాస్కర్‌శర్మలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో 5 గ్యారంటీల పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఐదు గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, మాదాపూర్ గ్రామంలో నేటి ప్రజాపాలన కార్యక్రమం కోసం నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఈ మాదాపురం, బిలియా నాయక్ తండ, చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శైలజ, మహేందర్ పాల్గొన్నారు.



## అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, జనవరి 1, ప్రభాతవార్త:



జిల్లా అభివృద్దే లక్ష్యంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సతీమణి రాజేశ్వరి, అదనపు కలెక్టర్లు, సిహెచ్ ప్రియాంక, ఏ వెంకట్‌రెడ్డితో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## తలనీలాల సేకరణకు టెండర్ కం బహిరంగవేలం

మఠంపల్లి జనవరి 1 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించు తలనీలాలసేకరణ, కొబ్బరికాయలు, పూలు అమ్ముకొనుటకు నేడు ఆలయప్రాంగణంలో టెండర్ కం బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు ,విజయ్‌కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ది.2.1.2024 ఉదయం 10గంటలకు దేవాలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, మట్టపల్లివారిపేర యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హుజూర్‌నగర్ బ్రాంచ్‌నందు డిడి తీయాలని కోరారు. తలనీలాలు సేకరించుకొనుటకు రూ.4లక్ష లు, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు రూ.3లక్షలు, పూలు అమ్ముకొనుటకు రూ.50 వేలు డిపాజిట్ డిడి తీయాలని కోరారు. వేలంపాటలో హక్కుపొందిన వారు తేది.10.1.2025 వరకు అమ్ముకొనుటకు హక్కుపొందుతారని వారు కోరారు.

## ప్రభుత్వ పథకాలలో జర్నలిస్ట్‌లకు అవకాశం ఇవ్వాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో పేద జర్నలిస్ట్‌లకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రెస్‌క్లబ్ నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్‌లు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గకేంద్ర హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ కేంద్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్ట్‌లందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలతోపాటు ప్రమాదబీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మహేష్‌గౌడ్, సీనియర్ జర్నలిస్ట్‌లు ఎస్‌ఎం.రఫీ, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క నరేష్‌గౌడ్, భాస్కర్, జెట్టి తేజస్, బండి నాగేశ్వరరావు, నాయకులు రాళ్లబండి వెంకటరాజులు పాల్గొన్నారు.



# అయోధ్య రాములోరి అక్షింతలు

## ప్రతి ఇంటికి జెండా, అక్షింతలు చేర్చవలసిన బాధ్యత భక్తులదే

తుంగతుర్తి, జనవరి 1 ప్రభాతవార్త:

తుంగతుర్తి శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవాలయంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను పెద్ద కలశంలో తీసుకుని ప్రత్యేకంగా పూజలు చేస్తూ సోమవారం రామాలయం నుండి మాజీ ఎంపిటిసి పులిపింపుల సైదులుగౌడ్ కలశము నెత్తిలో పెట్టుకుని, మంగళహారతులతో స్వాగతం పలికి అనంతరం డప్పు జైశ్రీరామ్ నినాదాలతో వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేవారు. అనంతరం రామాలయంకు రాజాస్థాన్‌కు చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారి ఆనంద్ తన కుటుంబంతో కలిసి రూ.40వేలు విలువ గల నూతన మైక్‌సెట్‌ను ఆలయానికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు మాట్లాడుతూ ఇంటికి చేరేటప్పుడు ప్రతి కుటుంబం హారతి, పసుపు కుంకుమ కలిపిన తలంబ్రాలను చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. జనవరి 22న



అయోధ్యలో రామాలయం ప్రారంభం రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### హుజూర్‌నగర్‌లో ఎస్‌జెఆర్ హాస్పటల్ ప్రారంభం

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరిరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.జె.ఆర్ ప్రైవేట్ హాస్పటల్‌ను సోమవారం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుదర్శన్‌నాయుడు, డాక్టర్ వెంకటాద్రినాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పటల్‌కు వచ్చే రోగులకు లాభాపేక్షతో కాకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ స్వాతి, డాక్టర్ హర్షిత్, ఏడిఈ స క్రునాయక్, హాస్పటల్ యాజమాన్యం బాలునాయక్, ముఖ్యనాయకులుసాగి వాసుదేవరావు, మంజునాయక్, మోతీలాల్‌నాయక్, కస్తాల శ్రావణ్, అజీజ్‌పాషా, వాసు, గొట్టె వెంకట్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 1 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగానిర్వ హించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో మత్స్యగిరీషున్ని ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలుపొందాలని ప్రచారంలో భాగంగా మ త్స్యగిరి షుడిని దర్శించుకుని ము డుపు కట్టి గెలుపొందిన మొక్కుకొనేగా ఎమ్మె ల్యేగా గెలిచినందుకు నూతన సంవ త్సరం సం దర్భంగా సోమవారం భువన గిరి ఎమ్మెల్యే కుంభం అని ల్కు మార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయ నకు ఆ లయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పండితులు ఆశీర్వ దింఇ స్వామివారి మెమోంటోతో పా టు తీర్థప్రసాదాలు, స్వామి వారి వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



### శ్రీమత్స్యగిరి ఆలయానికి పోటెత్తిన జనం

శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయానికి నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అ ంతా జన సంద్రంతో నిం డిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాత రాజు, ఉమా బాలనర్సింహా, వలిగొండ సర్పంచ్ బొల్ల లలిత శ్రీని వాస్, నా యకులు తుమ్మల యుగంధర్‌రెడ్డి, పోత్నక్ ప్రమో ద్‌కుమార్, పాశం సత్తిరెడ్డి, కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, బెలిద నాగేశ్వర్, పసల విజయ్, కుందారపు కొమురయ్య, చిలుగురి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, వెలిమినేటి సురేష్, కనకాల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వ పదవుల్లో, పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో అలాగే సంక్షేమ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు సరైన ప్రాతినిధ్యం కలి ్పంచివారిని గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు మేకల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గస్థాయి సమావేశం హుజూర్‌నగర్ పట్టణంలోనిరైస్ మిల్లర్స్ భవనంలో ఎడ్ల విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250గజాల ఇంటి స్థలం కేటాయించి ఆరు హామీల్లో ఈ అంశాన్ని చేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పోలీస్ కేసులను, తహసిల్దార్ బైండోవర్ రికార్డులను ఆధారంగా చేసుకోవాలని కోరారు. ఉద్యమంలో పాల్గొని ఇటీవల అమరులైన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2009 సంవత్సరం నుండి 2014వరకు ఎన్నో పోలీస్ కేసులను, బైండోవర్‌లను ఎదుర్కొని ఎన్నో ఇబ్బందులుపడ్డ వారి కుటుంబాలను ఆదుకోవాలనా ్నరు. అలాగే ఉద్యమసమయంలో కేసులు నమోదులేని నియోజకవర్గ మేధావి, విద్యార్థి, ఇతరవర్గా ్గల నేతలకు కూడా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఉద ్యమకారులకు 250 గజాల ఇంటిస్థలంతోపాటు గృహనిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి



వినతిప ్రతం ఇవా ్వలని సమావేశంలోనిర్ణయించారు. అనంతరం కార్యాచరణలో భాగంగా ఉద్యమకారుల నియోజకవర్గ కన్ ్వనర్‌గా మేకల నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ కార్య ్రకమంలో తెలంగాణ ఉ ద్యమకారులు దొడ్డా నర్సింహారావు, ఎడ్ల విజయ్, ముస్కుల చంద్రారెడ్డి, కాకి అజయ్, శీలం వీరయ్య, చిలకరాజు అజయ్‌కుమార్, పిండిప్రోలు కోటేశ్వరరావు,ఎం డి.లతీఫ్, కడియాల రామ కృష్ణ, చేపూరి అనంతరాములు, ఉమామహేశ్వరరావు, పచ్చిపాల ఉపేందర్, కోటిరెడ్డి, పాండునాయక్, దుండిగల నారాయణ తదితరు లు పాల్గొన్నారు.

# కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసిన డివిజన్ పోలీసులు

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్ఐలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని సోమవారం హుజూర్‌నగర్ డివిజన్‌కు చెందిన సిఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు మర్యాదపూర ్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో నూతన సంవత్సరం కేకును కట్ చేయించి అందరు కేక్‌తినిపిం చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్ఐ ఎండి.జహంగీర్, గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి, చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ సురేష్‌యాదవ్, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్, ఏఎస్ఐలు బలరాంరెడ్డి, లింగారెడ్డిలు ఉన్నారు

# ఓపెన్ ఐస్ సొసైటి సేవలు అభినందనీయం

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 1 ప్రభాతవార్త

ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి అన్నారు. సోమవారం 2024 నూ తన సంవత్సరం సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా రూపొందించబడిన 2024 క్యాలెండర్‌ను సూర్యాపేట జిల్లాకేంద్రంలో అదనపు కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్వచ ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలద్వారా పేదలకు, విద్యార్థుల కు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్వచ ్ఛంద సంస్థలు తమ సేవలను విస్తృతం చేసి పేదరిక నిర్మూలన, అక్షరాస్యతను పెంచడం, బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఓపెన్ ఐస్‌సొసైటి ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ సొసైటి 2017లో స్థాపించిన దగ్గరనుంచి అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య ్రకమంలో సివిల్



సప్లయ్‌హుజూర్ నగర్, కోదాడ డిప్యూటి తహసిల్దార్లు చదవంగు రాజశేఖర్, రాంరెడ్డి, సొసైటి సభ్యులు రవీందర్, లక్ష్మణ్, కృష్ణ, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతలు పంపిణీ



మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతలను ట్రస్ట్ సభ్యులు సోమవారం మిర్యాలగూడలో పంపిణీ చేశారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఈనెల 15 వరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముని(రాంలల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం పూజా చేసి వాటిని తలమీద చల్లు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడూరు శ్రీనివాస్, గంజి సుధాకర్, ఉమాకర్‌రెడ్డి, సుధాకర్, కరుణాకర్, రాంకుమార్, కిరణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి అధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి ఉపేందర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, ఎంపిటిసి ఇజ్రాయిల్, డిసిసి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్,గార్లపాటి శేఖర్‌రెడ్డి, చలమల్ల రామకృష్ణారెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు, మీసాల సైదులు, కుమ్మరి శ్రీకాంత్, బబ్బి, దుండిగాల సతీష్, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం అలవర్చుకోవాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త

వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఆర్ఎంపిలు సేవాదృక్పథం అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మస్తాన్‌ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ అత్యావసర వేళల్లో ప్రథమ చికిత్స సేవలు అవసరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, డాక్టర్ మునీర్, కుతుబుద్దీన్, ద్రోణాచారి, వెంటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాది ద్వారా రాణించాలి

నూతనకల్, జనవరి 1, ప్రభాతవార్త:



యువత ప్రభుత్వ ఉద్యోగం కొరకు ఎదురు చూడకుండా తమ అభిరుచుల మేరకు స్వయం ఉపాది రంగాల్లో రాణించాలని నూతనకల్ ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చిప్పలపల్లి ప్రణీత ఏర్పాటు చేసిన కిరాణా దుకాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ అభిరుచి మేరకు స్వయం ఉపాది రంగాలను ఎంచుకొని రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, ఎనిగ మధుసుదన్‌రెడ్డి, మొగుళ్ల వెంకన్న, మాదిరెడ్డి వెంకటరెడ్డి, మారగాని మారయ్య, దరిపెల్లి శ్రీనివాస్, మొగుళ్ల గోపాల్, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడు మారోజు వీరన్న జయంతి వేడుకలు

తుంగతుర్తి, జనవరి 1 ప్రభాతవార్త:



కామ్రేడు మారోజు వీరన్న స్ఫూర్తితో మట్టిని తలుచుకుని విప్లవాలు లేస్తున్నాయని, ఇండియా విప్లవ ఉద్యమానికి నూతన పంథాను సూచించిన విప్లవ యోధుడు వీరన్న ఆశయాలను కొనసాగిద్దామని సిపియుఎస్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న అన్నారు. సోమవారం మారోజు వీరన్న జయంతి పురస్కరించుకుని కర్విరాల, కొత్తగూడెంలో వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ కాదు ప్రజాస్వామిక తెలంగాణ కావాలని, రాష్ట్రంలో బహుజనలకు రాజ్యాధిక్కారం దక్కాలని వీరన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. విప్లవాల పురిటిగడ్డ పోరు విత్తనాల మట్టినేల, కరివిరాల కొత్తగూడెంలోని ఒక నిరుపేద కుటుంబంలో కామ్రేడ్ మారోజు వీరన్న జన్మించాడన్నారు. చిన్నతనం నుండే ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివి, విద్యార్థి లోకాన్ని ప్రగతిశీల భావాల వైపు మల్లించడంలో ముందున్నాడని గుర్తు చేశారు. ఉద్యమాలు నిర్మించి భారత విముక్తి పోరాటాలలో తన నిర్ణయం విస్పష్టంగా ప్రకటించి, ఆ నిర్ణయ అమలు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. మారోజు కలలు కన్న విప్లవ ఉద్యమాలు బలోపేతం చేయడం మన కర్తవ్యమని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని, అందుకు నిరంతం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి మట్టపల్లి లింగయ్య, కొండ శ్రీను, ఎర్ర సత్యం, రాజబోయిన రాజేష్, మారోజు వీరన్న అభిమాని పూసపెల్లి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సర 2024 వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుండి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా, ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాత్రి పొద్దుపోయేవరకు యువకులు, మహిళలు ఇండ్లముందు రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. బాణాసంచా కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.అనంతరం మిఠాయిలు పంచుకుంటూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులు, పాడిపండటలు, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో చల్లగా ఉండాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన జనకల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి, 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కుమ్మరి విజయ్, అవిరెండ్ల సైదులు, బాలయ్య, నాగరాజు, తదితరులున్నారు.



## ఆటో యూనియన్ సభ్యునికి ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, జనవరి 1, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు బత్తుల పరమేష్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న ఆటో యూనియన్ సభ్యులు రమేష్ కుటుంబానికి 12,500 రూపాయలు ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో యూనియన్ లో ఎవరికి ఆపద వచ్చిన ఆదుకుంటామని అందరం ఒకే కుటుంబంలా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులుసు సైదులు, ఉపాధ్యక్షులు బత్తుల గాంధీ, కార్యదర్శి తునికి వినయ్, కోశాదికారి పులుసు అశోక్, ఆటో యూనియన్ సభ్యులు రవి, పంతం వెంకన్న, సురేస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నూతనకల్, జనవరి 1, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిదులు, యువజన సంఘాల నాయకులు కేకులను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ వార్డు సభ్యులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర చిత్రపట వితరణ

త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:



హిందువుల ఆరాధ్యదైవం ,ఏకపత్నివ్రతుడు, ఆదర్శప్రాయుడైన అయోధ్య రామయ్య ఆలయ నిర్మాణం ప్రారంభం సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి మండల కేంద్రానికి వచ్చిన పూజిత అక్షింతలకు స్థానిక కోదండరామాలయంలో సోమవారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి కరె సేవకుడు కర్ర జానకిరామ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అక్షింతలను ఆయోధ్య రామ మందిర చిత్రపటం, సూచనా పత్రాలను ఆవిష్కరించి మండల కేంద్రంలోని పురవీధుల్లో శ్రీరామనామ స్మరణ చేస్తూ గడపగడపకు తీసుకెళ్లి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జాన్ రెడ్డి,చలపతిరెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, వెంకట్‌రెడ్డి, వేణు,హరీష్, సిద్ధార్థ, అయోధ్య, తదితరులు ఉన్నారు.



## అర్హులైన అందరికి ప్రజా పాలన దరఖాస్తులు వెంటనే అందించాలి

మోతె, జనవరి 1, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులకు దరఖాస్తుల పంపిణీ చేయడంలో జరుగుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో అర్హులైన వారికి దరఖాస్తులు అందక అప్లై చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులు అందరికీ వెంటనే దరఖాస్తులు అందజేయాలని ఆయన అధికారులను కోరారు. దరఖాస్తులు స్వీకరణ కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, నీడసౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంచుకున్న రంగాల్లో విజయం సాదించాలి

పెన్‌పహాడ్, జనవరి 1, ప్రభాతవార్త:



2024 లో మండల ప్రజలు తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలని కార్మికులు కర్షకులు వివిధ వృత్తి పని వారు నూతన ఆలోచనలతో పట్టుదలతో కొత్త ఉత్సాహం తో నూతన సంవత్సరం లో ముందుకు రాణించాలని జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని దేవుని ప్రేమ మందిరం చర్చిలో ప్రార్ధనలు నిర్వహించిన అనంతనం కేక్ కట్ చేసి పేద క్రిస్టియన్ మహిళలకు కొత్త దుస్తులను పంపిణీ చేసి స్థానిక పాస్టర్ మండల పాస్టర్లు పెలోషిప్ అద్యక్షులు పేరాల రాజరత్నం ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, కొన్నె జానయ్య, ప్రభాకర్, పెరల మంగ, చింతల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# 23మందికి ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్సలు

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23మందిని లయన్స్‌క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజన్‌కేర్ జిల్లా చైర్మన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో వారిని సోమవారం కరీంనగర్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లాల శస్త్రచికిత్స కోసం తరలించారు. రేకుర్తి కంటి ఆసుపత్రిలో వీరికి ఉచితంగా కంటి శుక్లా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని వీరికి రవాణాతో పాటు భోజన సౌకర్యం కల్పించ బడుతుందని దత్తాగౌడ్ తెలిపారు. కంటి ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించిన రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దార్తి సతీష్‌కుమార్, అబ్దుల్‌వాసీ. మేడగోని రాజమౌళిగౌడ్, కొత్త శ్రీనివాస్ గుప్త, అవినాష్, శంషీర్ తదితరులు పాల్గొన్నారు.




# 'విధి వంచితులకు' దాతల సాయం

కోనరావుపేట,ప్రభాతవార్త:



ఇంటి పెద్దను కోల్పోయి,గూడు లేక టెంట్ కింద నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి తాము ఉన్నామని దాతలు ముందుకు వస్తున్నారు. వారికి తోచిన విధంగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఆదివారం వార్త దిన పత్రికలో వచ్చిన 'విధి వంచితులు' అనే కథనానికి పలువురు దాతలు స్పందించారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందని పిట్టల రమేష్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ బాధిత కుటుంబం దయనీయస్థితిని చూసి పలువురు ఆర్థిక సాయంతో పాటు బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేస్తున్నారు. అందులో భాగంగా కొలనూర్ గ్రామానికి చెందిన వీరబోయిన తిరుపతియాదవ్ రూ.3వేల నగదు, వీరబోయిన ఎల్లయ్య యాదవ్ రూ.500లు నగదు రమేష్ కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు బోయిన దేవరాజు రూ.10 వేలు నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేసి, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.తంగళ్లపల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జంగంపల్లి శేఖర్ 50 వేల కిలోల బియ్యాన్ని అందజేశారు. మరింతా మంది దాతలు ముందుకు వచ్చి, తల్లి పిల్లలకు అండగా నిలువాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆనందోత్సాహాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

మంథని - ప్రభాతవార్త



కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఆదివారం మంథనిలో యువకులు, మహిళలు ఆనందోత్సాహాలతో గడిపారు. పలువురు డిజె సౌండ్స్ తో నృత్యాలు చేశారు. మహిళలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువకులు రాత్రి 12గంటల తరువాత టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అయోధ్య రామయ్య అంక్షితలు శోభయాత్ర

## మంగళహారులతో స్వాగతం పలికిన భక్తులు

కోనరావుపేట,ప్రభాతవార్త:



అయోధ్య రామయ్య అంక్షితలను భక్తులు శోభయాత్రతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల,ధర్మారం, కొలనూర్ గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతలు చేరుకోగా వాటిని భక్తులు,ప్రజాప్రతినిధులు పురవీధుల్లో ఊరేగించారు. దీంతో భక్తులు మంగళహారులతో స్వాగతం పలికారు. భజనలు చేసుకుంటూ రామయ్యను తలచుకుంటూ భక్తి పాటలను ఆలపించారు. అనంతరం వాటిని ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పల దేవలక్ష్మి, గున్నాల అరుణ, ఎంపీటీసీలు కాశవేణి మమత,ప్రవీణ్, నాయకులు కాశవేణి మహేష్‌యాదవ్, కచ్చకాయల మహేష్, శంకర్,ప్రదీప్, గున్నాల లక్ష్మన్,మిర్యాల్‌కార్ బాలాజీ,అంబోజ లక్ష్మినారాయణ,సుంకరి పర్శరాములు,చిలువేరి కిషన్, తదితరులు ఉన్నారు.

# నూతనోత్సహాంతో ముందుకు సాగాలి

మంథని - ప్రభాతవార్త



నూతన సంవత్సరంలో అందరు నూతనోత్సాహాంతో ముందుకు సాగాలని ఫాస్టర్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీపాదకాలనిలోని సియోను చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలోని చెడు అలవాట్లను వదిలేసి నూతన సంవత్సరంలో మంచి అలవాట్లతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు పెండ్రు ప్రసన్న కుమార్, మంథని మార్క్, కలువల సామెల్, ఆజ్మీర దయరాజ్, గద్దల రాజేష్,ఇంటర్నేషనల్ మిషన్ ఇండియా కోశాధికారి అంకరి కుమార్, సంఘం పెద్దలు మంథని ప్రసాద్,అందె రమేష్, చింతకుట్ల ప్రేమ్‌కుమార్, దాసరి సదానందం,రామగిరి కుమార్, అంకరి ప్రకాష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రార్థిద్దాం

కోనరావుపేట,ప్రభాతవార్త:



ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందేలా చేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారంటీలు నేరవేర్చమాని, అందులో బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి విశేష స్పందన వచ్చిందన్నారు.. ప్రజలు మెచ్చె పాలన చేపడతామని, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలోనే అభివృద్దిలో దేశంలో నెంబర్‌వన్‌గా నిలువుతామన్నారు. అనంతరం ఎస్సై అంజనేయులు నూతన సంత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి, ఆది శ్రీనివాస్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, నీరటి సంజీవ్, సాసాల రాజు,సుంకరిరెడ్డి, విజయ్, రమేష్,సుధాకర్,ఫాస్టర్ దావీద్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహారావు,ఎంపీపీ చంద్రయ్య,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,సర్పంచ్‌లు కదిరే శ్రీనివాస్,మంతెన సంతోష్,ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు రాఘవరెడ్డి, గోగు ప్రతాపరెడ్డి,పూదూరి ప్రవీణ్,సంతోష్, పాస్టర్ సోమయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు

కోనరావుపేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకోని మహిళలు స్వామి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి, కాట్న కానుకలు సమర్పించారు. అనంతరం వాటి పసుపు,కుంకుమలు చల్లంగా ఉంచాలని, పిల్ల,పాపలను కాపాడాలని వేడుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి వేణులు ఉన్నారు.

# ఉత్సాహంగా నూతన సంవత్సర సంబరాలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణం,మండలంలో నూతన సంవత్సరం సంబరాలను అత్యంత ఉత్సాహంగా,ఉల్లాసంగా జరుపుకున్నారు.యువతీ,యువకులు కేరింతలు కొడుతూ విం దులు జరుపుకున్నారు.కేక్‌లు కట్‌చేస్తూ హ్యాపి న్యూఇయర్ అని నినాదాలుచేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మహిళలు గృహాలముందు నూతన సంవత్సరం ముగ్గులు వేశారు.నూతన సంవత్సరం సందర్భంగా మద్యం దుకాణాలు సందడిగా కనిపించాయి.మిఠాయిల దుకాణాలు,కేకులు విక్రయించే బేకరీలు కోలాహలంగా జనసందోహంతో నిండిపోయాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పరమేష్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలు పర్యవేక్షించారు.



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు

**నేరేడుచర్లటౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రధానరహదారుల వెంబడి బస్టాప్‌లలో ప్రయాణీకుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీల ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు,క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డితోకలిసి ప్రారంభించి మాట్లాడుతూ పట్టణంలో ప్రధానరహదారుల విస్తరణతదుపరి బస్టాప్‌లలో బస్సుల కోసంవేచి చూసే ప్రయాణీకులు,మహిళలు,వృద్ధుల ఇబ్బందులను గమనించి లయన్స్‌క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.పట్టణంలో అన్ని పబ్లిక్ ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం విరివిగా సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసేందుకు క్లబ్ సన్నద్ధమైందని,ఇట్టి సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్‌కార్యదర్శి జిలకర రామస్వామి,ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి,గుండా సత్యనారాయణ,సభ్యులు బాలెన సైదులు,ఎస్‌కె.యూసుఫ్,సూరారపు వెంకన్న గౌడ్,చిత్రం విశ్వనాథ్,గంట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐలో పలువురు చేరిక



**నేరేడుచర్లటౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణానికి చెందిన కొమ్మ్రరాజు వెంకట్,మునావర్ లక్ష్మణ్‌సింగ్‌లు సిపిఐలో సోమవారం చేరగా సిపిఐ జిల్లా బిసి కార్యవర్గసభ్యుడు,తెలంగాణ వ్య.కా.సం.సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణ,మండలపరిధిలో రోజురోజుకు సిపిఐలో చేరికలు కొనసాగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.నిరంతరం ప్రజా సమస్యలపట్ల ప్రజలమధ్య ఉండి పనిచేయడం వలన ఈ చేరికలు కొనసాగుతున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న 6 గ్యారంటీలను పేదలదరి చేరుస్తామని,చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్ని ప్రయోజనకర కార్యక్రమాలకు సిపిఐపార్టీ ఎపుడు అండగా ఉంటుందని,ప్రజలు గత 10సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్‌కార్డులు,పెన్షన్లు,సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్‌పార్టీ చిత్తశుద్ధితో పనిచేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కారదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,మండల ఏఐటియుసి అధ్యక్షుడు ఊదర వెంకన్న,వ్య.కా.సం. మండల అధ్యక్షుడు కొండా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ఆకాంక్షల దివీటి సిపిఐ పార్టీ

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

ఆధునిక భారతదేశంలో ప్రజా ఉద్యమాల ఆకాంక్షల దివీటి సిపిఐ పార్టీ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొని అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయాల్లో రాజకీయాలకు మతం రంగు పులుముతూ దేశంలో ప్రజలమధ్య చిచ్చుపెడుతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రూ.2కోట్ల ఉద్యోగాల కల్పన, రైతు గిట్టుబాటుధర చట్టాలు, ఉచిత వైద్యం, విద్యలాంటి హామీలను పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తూ దేశ ప్రజలందరు అయోధ్యలో రామాలయం గుడి నిర్మాణాన్ని కోరుతున్నట్లు తప్పుడు ప్రచారం చేయడంతగదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలోనైనా మతవాద బిజెపి ప్రజలను మోసం చేయకుండా లౌకికభావజాలంతో ఉన్న వర్గాలు ఐక్యంగా పనిచేసి ఎన్నికల్లో వామపక్ష లౌకికశక్తులకు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కల్వకొలను ప్రసాద్, కంబాల శ్రీనివాస్, జడశ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణగౌడ్, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్,యల్లావుల రమేష్, కల్వకొలను సుధాకర్, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, జట్టి ప్రసాద్, జక్కుల రమేష్, జక్కుల శ్రీనివాస్, గుండెబోయిన వెంకన్న తదిత రులు పాల్గొన్నారు.






# శ్రీవెంకటేశ్వరునికి ఘనంగా పుష్పాభిషేకం

**మేళ్ళచెరువు జనవరి 1 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యం లో,శ్రీ నగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమ వారం ధనుర్మాస ఉత్సవకార్య క్రమాల్లో భాగంగా పుకుంకు మార్చన లు,16వభాగం తిరుప్పావైపాశురపఠనములు,ప్రవచనములు,సప్త హారతులు,దైవనామస్మరణ భజనలు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలోసోమవారం సందర్భంగా ఏకాదశ సపూర్వకరుద్రాభిషేకములు,బిళ్వ అర్చనలు,కుంకుమపూజలు,హారతులు,గుడిసేవలు,అన్నప్రసాద వితరణ,విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జ కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 1 ప్రభాతవార్త**

2024 నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని హుజూర్‌నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్‌కె.మన్సూర్‌అలీ, అజీజ్‌పాషా, సమ్మెట సుబ్బరాజు, అయిల వెంకన్నగౌడ్, షేక్ రజాక్‌బాబా తదితరులు కలిసి పూలబోకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో పేదలందరు దరఖాస్తులు చేసుకునే విధంగా నాయకులు కృషి చేయాలని కోరారు.



# కళాకారులను సన్మానించిన రెయిన్ బో అసోసియేషన్

నాగార్జునసాగర్, జనవరి 01, (ప్రభాతవార్త):
నాగార్జునసాగర్ విజయ విహార్ అతిథి గృహంలో నందికొండ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మంజుల రామదాస్ ఆధ్వర్యంలో ఆదివారం రెయిన్‌బో అసోసియేషన్ 40వ వార్షికోత్సవ సందర్భంగా నాగార్జునసాగర్ కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెయిన్‌బో అసోసియేషన్ కార్యదర్శి రమేష్ సినీ డైరెక్టర్ శ్రీపాద రామచంద్రరావు పాల్గొని కళాకారులకు మెమొంటోళ్ళు ఇచ్చి సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కళాకారులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం శ్రీపాద రామచంద్రరావు మాట్లాడుతూ 1983 సంవత్సరంలో ముద్దమందారం,నాలుగు స్తంబాలట, రెండు జళ్ళసీత హీరో ప్రదీప్ మొదటగా కార్యక్రమం ప్రారంభించారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం నటీనటులు దర్శకులు, హీరోలు,విఐపిఎస్‌ను సెలబ్రిటీస్‌ను పిలిచి అసోసియేషన్ కార్యక్రమాలను నిరాటకంగా సాగిస్తున్నాము. అదేవిధంగా కళాకారులకు ఆడీషన్స్ నిర్వహించంచి హీరో హీరోయిన్ పలు పాత్రలో నటించుటకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



మెమొంటోలు అందుకున్న వారు విఘ్నేశ్వర ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు దండు నాగేశ్వర్‌రావు, జానపద నృత్య కళాకారులు ఆలుపూరి శ్రీను, నరసింహా రాజు, మోహన్‌రావు, బాలకృష్ణ, రఘునాథ్‌రెడ్డి, ఈశ్వర్, ఆనంద్‌పాల్,శ్రీను, చుక్క నిర్మల,భాను తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా పైలాన్ శివాలయంలో ప్రత్యేక పూజలు

నాగార్జునసాగర్, జనవరి 01, (ప్రభాతవార్త):
నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ శివాలయం నందు నూతన సంవత్సరం సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా ఆలయ అర్చకులు సుధాకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ పదో వార్డు కౌన్సిలర్ మోహన్‌రావు 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణల ఆధ్వర్యంలో మహా అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శివుని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ప్రతి నూతన సంవత్సరంలో శివాలయంలో అభిషేకం నిర్వహించి మహా అన్నాదాన



కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ రంగారెడ్డి, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, పరమేష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో ముగిసిన రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ క్రీడా పోటీలు

## ట్రెడిషనల్,ఫాస్ట్ ఫైనల్‌లో నల్లగొండ విజేత
## ట్రెడిషనల్ బాలురు, ఫాస్ట్ ఫైనల్ బాలికలు

నాగార్జునసాగర్, జనవరి 01, (ప్రభాతవార్త):
గత మూడు రోజులుగా నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 22 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ట్రెడిషనల్ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీలలో విభాగంలో ఫైనల్‌లో నల్లగొండ జట్టు విజేతగా నిలువగా నారాయణపేట జట్టు రన్నర్‌గా నిలిచారు. ట్రెడిషనల్ బాలికలు విభాగంలో మేడ్చేల్ జట్టు మొదటి స్థానంలో నిలిచి విజేతగా నిలువగా రెండో స్థానం దక్కించుకున్నారు. నల్లగొండ జట్టు రన్నర్‌గా నిలిచింది. సోమవారం నిర్వహించిన ఫాస్ట్ ఫైవ్ ఫైనల్ పోటీలలో బాలుర విభాగంలో మహబూబ్‌నగర్,నారాయణపేట పోటీ పడగా నారాయణపేట జట్టు విజేతగానిలువగా మహబూబ్‌నగర్ రెండవ స్థానాన్ని దక్కించుకుని రన్నర్‌గా నిలిచింది. ఫాస్ట్ ఫైవ్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో బాలికల విభాగంలో నల్లగొండ,మేడ్చేల్ జట్ల మధ్య జరిగిన హోరాహోరి క్రీడా పోటీలలో నల్లగొండ జట్టు విజయంసాధించి మొదటి స్థానంలో నిలువగామేడ్చేల్ జట్టు



రెండవ స్థానం దక్కించుకుని రన్నర్‌గా నిలిచింది. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు విక్రమాదిత్యరెడ్డి, ఉపాధ్యక్షులు సారత్‌ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, నెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజాఖాన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా నిర్మల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్,నెట్‌బాల్ క్రీడా పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్ రిటైర్డ్ పిఈటి అనురాధ, సెయింట్ జోసెఫ్, పాఠశాల హెచ్ఎం అన్నమ్మ, నెట్‌బాల్ పోటీల ఆర్గనైజింగ్ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు,రాజగోపాల్‌రెడ్డి, పేరయ్య, నాయాన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న చిట్యాల ఎస్ఐ రవి

చిట్యాల, జనవరి 01, (ప్రభాతవార్త):
నూతన సంవత్సరం సందర్భంగా చిట్యాలలోని కెనరా బ్యాంక్ వెనుక ప్రియా నగర్‌లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం 2024 స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి వేడుకలు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి హాజరై కేక్‌ను కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ప్రారంభించారు. కాలనీవాసులు ఎస్ఐతో పాటు వేడుకల్లో పాల్గొన్న వారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐరవికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంగ మల్లయ్య, ముద్దగోని శ్రీనివాస్, కాచం వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి,శేష గాని జానయ్య, నడిగోటి అంజయ్య, బండ వెంకట్‌రెడ్డి, రేగొండ వేణుమాధవ్, ఏనుగు గోవర్ధన్‌రెడ్డి, గోపికృష్ణ, ఇంద్రకళ, పద్మ, లలిత, చక్రమ్మ, సునీత, కమల, అలివేలు, ధనలక్ష్మి, అనూష, నవ్య తదితరులు ఉన్నారు.



# తుంగతుర్తి వార్త

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొండమల్లేపల్లి 01 (ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకలు యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టగానే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలు తమ ఇంటి ఎదుట వివిధ రంగులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. కుటుంబ సభ్యులు చర్చిలు, ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. యువత, యువతులు, ప్రజాప్రతినిధులు సోషల్ మీడియాల ద్వారా తమ స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, రమావత్ తులసీరాం నాయక్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, కోట్ల జగదీష్, చంద్రమౌళి, జమాల్, గిరి పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నాగారం 01 (ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువతి, యువకులు అర్ధరాత్రి నుంచి కేరింతలు, డ్యాన్స్‌లు, బాణాసంచా కాల్చి ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. అనంతరం 2023కి గుడ్‌బై చెబుతూ 2024కు స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దూదిమెట్ల జన్మదిన వేడుకలు

చిట్యాల, జనవరి 01, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర గొర్రెల మరియు మేకల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్ జన్మదిన వేడుకలను మున్సిపాలిటీలో ఆవుల ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖలీద్, శ్రీనివాస్, సుఖేందర్‌రెడ్డి, నరేందర్,మల్లేష్, జగన్, అక్కినపల్లి నవీన్, పాశం నవీన్‌రెడ్డి, అనిల్, కార్తీక్,ఉదయ్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# రాజస్థాన్‌లో జగ్గారావుపల్లి వాసి, ఆర్మీ జవాన్ మృతి

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంకు చెందిన సిఐఎస్ఎఫ్ సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న చాడా శివ కుమార్ (23) ప్రమాదవశాత్తు కింద పడటంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. స్థానిక బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శివ కుమార్ రెండేళ్ల క్రితం సిఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం పొందాడు. రాజస్థాన్‌లోని డిలోలి 16వ బెటాలియన్‌లో డాక్యుమెంటరీ సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్నాడు. 2023లో దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన శివ కుమార్ పండుగ అనంతరం తిరిగి విధులకు వెళ్లాడు. ఇటీవల తెలంగాణలో నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల్లో అర్హత సాధించినప్పటికీ శిక్షణకు సమయం ఉండటంతో తిరిగి విధులకు వెళ్లాడు. డిసెంబర్ 16, 2023న ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. గమనించిన అధికారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కోమాలోకి వెళ్లడంతో చికిత్స పొందు శివ కుమార్ ఈ రోజు మృతి చెందినట్లు అక్కడి అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శివ కుమార్ తండ్రి గోపాల్ రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందిన భాగ్యమా తల్లి గృహిణి, శివ కుమార్ అన్న గంగారెడ్డి సిరిసిల్లలో ఎఆర్ కానిస్టేబుల్‌గావిధులు నిర్వహిస్తున్నారు. శివ కుమార్ మృతితో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

## ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన గెలుపు కోసం చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యేసు క్రీస్తు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, నాయకులు పొద్దు పొడుపు లింగారెడ్డి, అంచ రామ్ రెడ్డి, లాండే తిరుపతి, సత్తయ్య, గసికంటి ప్రభాకర్, ఎనగంటి శంకర్ తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకుల ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తూము మధు, బింగి మహేష్, ఆలయ అధికారులున్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మేజర్ గ్రామ పంచాయతీ ముస్తాబాద్ యాదవ సంఘంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా ఎల్సాని దేవయ్య, ఉపాధ్యక్షుడి పెంజర్ల బాలెల్లు, ప్రధాన కార్యదర్శి దొరోగొల్ల బాలెల్లు, క్యాషియర్‌గా పేంజర్ల కల్యాణ్, సంయుక్త కార్యదర్శిగా అనమేని రాజు, కార్యవర్గ సభ్యులుగా దరమేని రాజు, మనుక ఉప్పలి, బండారి శ్రీకాంత్‌లను సంఘం పెద్దలు, సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు.



## వేములవాడలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఎమ్మెల్యేగా కెటిఆర్ ఐదవ సారి గెలవడం పట్ల తిరుపతి మొక్కు తీర్చుకున్న ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల్లో కెటిఆర్ భారీ మెజారిటీతో గెలవాలని వెంకటేశ్వర స్వామికి మొక్కుకొని ఆ మొక్కును తీర్చుకోవడం కోసం బిఆర్ఎస్ నాయకులు, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ తిరుపతి వెళ్లి మొక్కులు చెల్లించి, కెటిఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని, కెసిఆర్, కెటిఆర్‌లతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని దేవేందర్ పేర్కొన్నారు.

## పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులుగా దివాకర్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ పురగిరి క్షత్రియ పెరుక సంఘం అధ్యక్షులుగా నల్లాపు దివాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా దివాకర్, ఉపాధ్యక్షులుగా ఏరువ మారుత, కోశాధికారిగా ఏరువ దేశరాజు, సలహాదారులుగా బుర్రి తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా కోటి అనిల్, మెంగాని చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, కుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దివాకర్ మాట్లాడుతూ పురగిరి క్షత్రియ పెరిక సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

## పడమటి రెడ్డి సంఘం అధ్యక్షుడి బాల్‌రెడ్డి ఏకగ్రీవం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



పడమటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కుంబాల బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బద్ది పడిగె ప్రతాప్ రెడ్డి, క్యాషియర్‌గా ఏళ్ల భాస్కర్ రెడ్డి, రైటర్‌గా బద్దిపడిగె శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులుగా తాళ్ల బాల్ రెడ్డి, బద్దిపడిగె బాల్ రెడ్డి, కార్యదర్శిగా సద్ది వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఏళ్ల బాపు రెడ్డిలను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గడప గడపకు అయోధ్య రామమందిర్ అక్షింతల వితరణ

వేములవాడ, ప్రభాతవార్త.



సుమారు 500 సంవత్సరాల తరువాత శ్రీరాముడు పుట్టిన అయోధ్యలో భవ్య రామ మందిరం జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది. అందులో భాగంగా పట్టణంలో గాయత్రి మాత గుడిలో ప్రత్యేక పూజలు జరిపించి మేళా, తాళాలతో భగవంత రావు నగర్‌లో అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలు, ఆహ్వాన పత్రిక, రాముని ఛాయా చిత్రం గడప గడపకు అక్షింతల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నేటి నుంచి జనవరి 15 వరకు జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు, రామభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుండి అత్యధికంగా భక్తులు పోటేత్తారు. యాదాద్రి ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారి దర్శనానికి తెల్లవారుజాము నుండే క్యూలైన్‌లలో భక్తులు బారులు తీరారు. ధర్మదర్శనం క్యూలైన్‌లో స్వామి వారి దర్శనానికి సుమారు మూడు నుండి నాలుగు గంటల సమయం పడుతుంది. ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లలో గంట నుండి రెండు గంటల సమయం పడుతుందని భక్తులు చెప్తున్నారు. ఆలయ ప్రాంతాలలో వ్రత మండపాలు, కళ్యాణకట్ట, పుష్కరిణి, ఆలయ పురవీధులలో భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా నూతన సంవత్సరం కొత్త ఉత్సాహంతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు నెరవేర్చుకుంటున్నామన్నారు. భక్తులు ఈ రోజు స్వామివారిని దర్శించుకుంటే సంవత్సరం అంతా మంచి జరుగుతుందని భావిస్తున్నామన్నారు.



# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీస్వామి వారు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని, ఈ



కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వ ప్రజా పాలన దిగ్విజయంగా జరగాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీస్వామి వారిని కోరుకున్నానని అన్నారు.

# యాదాద్రీషుని సేవలో ర్రాష ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థాన అధికారులు శాలువాతో సత్కరించి, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు.

# మాజీ శాసనసభ్యుడు కిషోర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*మోత్కూరు, ప్రభాతవార్త :*



తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డా.గాధరి కిషోర్‌కుమార్‌ను మోత్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొండసోమల్ల, పొడిచేడు సర్పంచ్ పేలపూడి మధు, డా.చంద్రమౌళిలు మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛంను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికు మంత్రి పదవి వరించాలని ప్రత్యేక పూజలు

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికు మంత్రి పదవి వరించాలని సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అడ్డగూడూరు, మోత్కూరు మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వల్లంబట్ల పూర్ణచంద్రరావు, పైళ్ల సోమిరెడ్డిలు,కారుపోతుల వెంకన్నగౌడ్, కుప్పల రాజేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ .. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మోత్కూర్, అడ్డగూడూరు మండలాలను ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి పథంలో నడిపించారని, ఎంతోమంది బీద విద్యార్థులకు వారి పై చదువులకై ఆర్థిక సహాయాన్ని అందించారని, గూడు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం ఖర్చులకై లక్షల కొద్ది రూపాయలు ఎన్నో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశారని, అలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే మారుమూల మండలాలైన అడ్డగూడూరు, మోత్కూరు మండలాలతో పాటు జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మోత్కూరు మండల నాయకులు వంగల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ,



సర్పంచ్‌లు పైళ్ల విజయనర్సిరెడ్డి, నిమ్మనగోటి జోజి, నారగోని అంజయ్య, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డా.లక్ష్మినరసింహారెడ్డి, మోత్కూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, ఉపసర్పంచ్ కన్నబోయిన గంగరాజు, మాజీ ఎంపీటీసీ బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరిష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్, గుండిగ జోసఫ్, మోత్కూరు మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు కారుపోతుల శిరీష శ్రీనివాస్, మలిపెద్ది రజిత రామ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ వీరశేఖర్

*త్రిపురారం,1జనవరి,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా నూతన పోలీస్ అధికారిగా సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జి.చందనాదీప్తిని ఎస్ఐ కైకూరి వీరశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడ్డి మందు సేవించి వ్యక్తి మృతి

*పెన్‌పహాడ్, జనవరి 1, ప్రభాతవార్త:*



గడ్డి మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నకిరేకంటి సైదులు (38) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది పొలానికి పిచికారి చేసే గడ్డిమందు సేవించి ఇంటి వద్ద ఆపస్మరక స్థితిలో ఉండగా గమనించి చుటుపక్కల వారు 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి బార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఇంటింటికి అయోధ్య అక్షింతలు

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*

అయోధ్య రామయ్య అక్షింతలను సోమవారం మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో కులాలకు అతీతంగా ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల సంయోజక్ మురళి మనోహర జగన్నాథం, కంబాల మల్లేష్, తోట సుజాత, మెట్టు కవిత, కొమ్మిడి జ్యోతి, సంఘీ స్వరూప, బెల్లంకొండ యాదయ్య, కమ్మంపార్టీ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేష్

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెండదిన రోడ్ల మల్లేష్‌ను నియమించారు. ఈ మేరకు మల్లేష్‌కు నియామకపత్రాన్ని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ భువనగిరిలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సామేలు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం, పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.